నవతెలంగాణ
నమ్మక తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం | మార్చి 15, 2024 | www.navatelangana.com

పార్లమెంట్ ఆదివాసీ కాంగ్రెస్ కోఆర్డీనేటర్‌గా లింగంనాయక్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ విభాగం పార్లమెంట్ నియోజకవర్గాలకు కోఆర్డినేటర్లను నియమాకం చేసింది. మహబూబ్‌నగర్ పార్లమెంట్ కోఆర్డీనేటర్ గా జిల్లా ఎస్టీసెల్ చైర్మన్ లింగం నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ ఆదివాసీ విభాగం రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. లింగం నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్లమెంట్ కోఆర్డినేటర్ గా నియమించినందుకు ఏఐసీసీ, టీపీసీసీ ఆదివాసీ విభాగం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మహబూ బ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాలను ప్రతి గిరిజన ఇంటికి తీసుకెళుతామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి : ఎంపీపీ

నవతెలంగాణ-హన్వాడ

విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎంపీపీ బాలరాజ్ సూచించారు గురువారం మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ బాలరాజు మాట్లాడుతూ ఈ పాఠశాల నుంచి ఉన్నత పాఠశాలకు వెళుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాటలను శ్రద్దగా విని చదువుకోవాలన్నారు.ఉన్నత శిఖరాలకు విద్యార్థులు ఎదిగినప్పుడే తల్లిదండ్రులకు గ్రామానికి



జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ రాజు నాయక్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ నాయక్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

పేదలకు అండ 'కాంగ్రెస్ ' : ఎమ్మెల్యే



నవతెలంగాణ -మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కు అండగా ఉంటుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హన్వాడ మండలం వేపూరు గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు హన్వాడ మండల అధ్యక్షుడు మహేందర్, వేపూర్ గ్రామ అధ్యక్షులు యాదవ రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి , దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీకు భరోసా ఇస్తుంది అని, మీకు రాబోయే రోజుల్లో మంచి అవకాశాలను పార్టీ కల్పిస్తుంది అని ఆయన చెప్పారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు, డీసీసీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి మధుసూదన్ రెడ్డి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎన్ పి వెంకటేష్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డీసీసీ సోషల్ మీడియా ఇంచార్జీ సిజె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- బీజేపీని అధిక మేజార్టీతో గెలిపించండి
- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

అమలుకాని వాగ్ధానాలు చెప్పి మీడియాలో బ్యానర్ వార్తలు రాయించుకుంటున్న కాంగ్రెస్ 90 రోజులలో పూర్తిగా విఫలం అయ్యిందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ విమర్శించారు.గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ టికెట్ వచ్చిన సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రోజుకో దగ్గర సభలు పెట్టి ప్రజల దృష్టి మళ్లిస్తున్నారని ఆమే దుయ్యబట్టారు.బీజేపీ వ్యతిరేక వాతావరణం సృష్టించి గత ఎన్నికల్లో కాంగ్రెస్ లబ్ధిపొందిందని ఆమే గుర్తు చేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అంటూ ప్రచారం చేసుకుంటున్న సిఎం రేవంత్ గ్రామాలలో ఆర్టీసి బస్సులను ఎప్పటిలోగా నడిపిస్తారని ఆమే ప్రశ్నించారు. ఇక 200ల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ బండ ఎక్కడా అమలు కావడం లేదని ఆమే ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పథకాలు అమలు అవుతాయని చెప్పి ఇప్పుడు కాంగ్రేస్ కొత్త రాగం ఎత్తుకున్నారని ఆమే దుయ్యబట్టారు. బీజేపి అధికారంలోకి వస్తే... సంక్షేమ పథకాల విషయంలో ఎక్కడా రాజీపడబోమని ఆమే బరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అద్యక్షులు శ్రీనివాస్‌రెడ్డితోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియేట్ ప్రధాన పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగినట్లు తెలిపారు. జిల్లాలో 12 వ రోజు 33 పరీక్ష కేంద్రాలలో జరిగిన రెండవ సంవత్సరం మొత్తం 9322 మంది విద్యార్థులకు గాను 9090 మంది హాజరయ్యారు. 232 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరైనవారిలో మొత్తం సం. 7718 జనరల్ , 1372 ఒకేషనల్ విద్యార్థులున్నారు. ద్వితీయ సం. కెమిస్ట్రీ, కామర్స్ సబ్జెక్టులకు పరీక్ష నిర్వహించబడింది. ఇంటర్ బోర్డు నియమ నిబంధనల మేరకు పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు కోసం ఏర్పాటు చేసారు.పరీక్షల సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు 8:30 గం.లకు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌అమలు చేస్తూ చర్యలు చేపట్టారు. డీఐఈఓ నేతృత్వంలో డీఈసీ బృందం పలు ప్రైవేటు కళాశాల కేంద్రాలను సందర్శించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం ఛీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీ.యస్, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్ తదితర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలకు ఉద్యోగ భద్రత కల్పించాలి




నవతెలంగాణ- మహబూబ్ నగర్

మహిళల ఆత్మగౌరవానికి తీవ్రంగా కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దశాబ్దాల కాలంగా ప్రభుత్వ ఆరోగ్య రంగంలో వెట్టి చాకిరికి గురవుతున్న సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎం.నరసింహ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో సెకండ్ ఏఎన్ఎంల యూనియన్ జిల్లా స్థాయి ఆత్మీయ సమ్మేళనం జయమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎం.నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సెకండ్ ఏఎన్ఎంల సేవలు యావత్ తెలంగాణ ఆరోగ్య రంగానికే వన్నె తెచ్చే విధంగా ఉన్నాయని అన్నారు. సెకండ్ ఏఎన్ఎంలు ఉద్యోగ భద్రత డిమాండ్ చేస్తూ గత ప్రభుత్వ హాయంలో వీరోచిత నిరవధిక సమ్మె అసెంబ్లీ ముట్టడి లాంటి మిలిటెంటు ఉద్యమాలు చేసిన నేపథ్యంలో అప్పటి ప్రభుత్వం సమ్మె విరమించేందుకు అనేక వాగ్దానాలు చేసి క్రమబద్ధీకరణకై త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసిందని అన్నారు. గత ప్రభుత్వం 1936 పోస్టులతో సెకండ్ ఏఎన్ఎం ఉద్యోగుల భర్తి నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. వివిధ కారణాలతో ఆ నోటిఫికేషన్ అరంభంలోనే ఆగిపోయిందన్నారు.ఉద్యోగ భద్రత, హక్కుల సాధనకై సెకెండ్ ఏఎన్ఎంలు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ అనుబంధ సెకండ్ ఏఎన్ఎం యూనియన్ నూతన కమిటీ ఎన్నిక. సెకండ్ ఏఎన్ఎంలో ఆత్మీయ సమ్మేళనంలో ఏఐటీయూసీ అనుబంధ సెకండ్ ఏఎన్ఎం యూనియన్ మహబూబ్ నగర్ జిల్లా నూతన సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహాదారులుగా పి.జయమ్మ,గౌరవ అధ్యక్షులుగా పి.సురేష్,అధ్యక్షులుగా యస్.మంజుల, ఉపాధ్యక్షులుగా అలివేల,అంజమ్మ ప్రధాన కార్యదర్శిగా ఆర్.గిరిజా రెడ్డి సహాయ కార్యదర్శిగా హేమలత, ఎం.రాణి, కోశాధికారిగా ఎల్లమ్మ లతో పాటు 9 మంది కార్యవర్గ సభ్యులుగా 16 మంది కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి పి.సురేష్, వివిధ పీ హెచ్ సి ల సెకండ్ ఏఎన్ఎం సిస్టర్స్ దేశాల్లోని, చంద్రకళ,సుజాత,కృష్ణవేణి, అరుణేశ్వరి,పద్మ,రేణుక,లక్ష్మి,గౌరీ హేమలత,కవిత తదితరులు పాల్గొన్నారు.

గెలుపెవరిదో.. ?

- బీసీలకు దక్కని చోటు
- బీజేపీని ఓడిస్తామంటున్న బీసీలు
- పాలమూరు బరిలో ముగ్గురు రెడ్డీలే
- జిల్లా వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న విమర్శలు
- నాగర్‌కర్నూల్‌లోనూ... కొనసాగుతున్న అనిశ్చితి



ఎట్టకేలకు మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజవర్గ ఎంపీ అభ్యర్థులు ఖరారు అయ్యారు.నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్ మినహా మిగితా రాజకీయ పార్టీలన్నీ తమ అభ్యర్థులను ప్రకటించారు. సొంత పార్టీలో ఏండ్లతరబడి ఉండి పార్టీ అభివృద్ధికోసం కృషి చేసిన వారిని వదలి ఇతరులకు అవకాశం కల్పించారనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ప్రకటించిన మూడు పార్టీలలోనూ... రెడ్డీ సామాజీక వర్గానికి చెందిన వారికే అవకాశం కల్పించారు. ప్రధానంగా బీజేపీలో మొన్నటి వరకు టికెట్ వస్తోందని ఆశించిన బీజేపీ రాష్ట్ర కోశాధికారికి అవకాశం రాకపోవడంతో సొంత కార్యకర్తలు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీసీలను మోసం చేసిన బీజేపీని ఓడించాలని కార్యకర్తలు సిద్ధమౌతున్నారు. ఇక నాగర్‌కర్నూల్ పార్లమెంటు సీటు విషయంలోనూ... ఇదే జరిగింది. దశాబ్దాల పాటు పార్టీకోసం పనిచేస్తున్న వారిని వదలి ఇటీవల పార్టీలోకి వచ్చిన పోతుగంటి భరత్ ప్రసాధ్‌కు అవకాశం ఇవ్వడం పట్ల పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. ఒకటి రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వచ్చే సమయంలో పార్టీలు తమ గెలుపు గుర్రాలను సిద్ధం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఒక సమయంలో అభ్యర్థులే దొరకని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎట్టకేలకు అభ్యర్థులను ప్రకటించి ఎన్నికల శంఖారావం పూరిస్తున్నారు. ఎంపీ అభ్యర్థులు మహబూబ్‌నగర్ కాంగ్రెస్ నుంచి మాజీ ఎమ్మెల్యే సీడబ్ల్యూసీ మెంబరు వంశీచంద్‌రెడ్డికి, బీఆర్ఎస్ నుంచి తాజా ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డికే తిరిగి అవకాశమిచ్చారు. ఇక బీజేపీ అభ్యర్థిగా డీకే అరుణను ఖరారు చేస్తూ... ప్రకటన చేశారు. ఇక్కడి నుంచి బీసీకే అవకాశం వస్తోందని ముందునుంచి పార్టీ అధిష్టానం చెబుతూ... వచ్చారు. . ఆపార్టీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్‌కు అవకాశం ఇస్తే... గెలుపు తధ్యం అనే దీమాతో క్యాడర్ ఉన్నారు. అయితే బీసీకి గాకుండా తిరిగి రెడ్డీ సామాజిక వర్గానికే అవకాశం ఇవ్వడంతో కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నారు. బీసీ గాకుండా ఎవరున్నా... బీజేపీ అభ్యర్థిని ఓడించి తీరుతామని బీసీ నాయకులు, కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.

నాగర్‌కర్నూల్‌లోనూ... ఇదే పరిస్థితి నెలకొన్నది. బీఎస్పీ,బీఆర్ఎస్ ఉమ్మడి అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ఖరారు చేశారు. అయితే ఇక్కడి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి ఇక ఉండరు. బీజేపి నుంచి జడ్పీటీసీ సభ్యులు పోతుగంటి భరత్‌ప్రసాద్‌కు అవకాశమిచ్చారు. ఇక్కడి నుంచి టికెట్ ఆశించిన బంగారు శృతికి మొండి చెయ్యి చూపారు. వారం రోజుల క్రితం పార్టీలోకి వస్తే... టికెట్ ఎలా ఇస్తారని పాత బీజేపీ వర్గం ఆగ్రహంతో ఉన్నారు. బీజేపీలో ఉన్న దళిత సామాజిక వర్గానికి చెందిన వారంతా..ఈసారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కే మద్దతు ఇస్తామని చెబుతున్నారు.కాంగ్రెస్, బీజేపీలో ఉన్న దళితులు ఎక్కవ శాతం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కే సంపూర్ణ మద్దతు ఇచ్చే అవకాశాలున్నాయి. మహబూబ్‌నగర్‌లో బీసీలు, నాగర్‌కర్నూల్‌లో పాత బీజేపీ నాయకులు బీజేపీకి దూరంగా ఉంటూ వ్యతిరేక ప్రచారం చేసేందుకు సిద్ధం అవుతున్నారు.

స్థానిక సంస్థల సమస్యల పరిష్కారానికి సీఎం సానుకూలం

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నవ తెలంగాణ మహబూబ్ నగర్

స్థానిక సంస్థల ప్రతినిధుల సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి తో నేను ఇటీవలే మాట్లాడడం జరిగిందని, సీఎం సానుకూలంగా స్పందించినట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి యెన్నం శ్రీనివాస్ డ్డి, స్థానిక సంస్థల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నే జీవన్ రెడ్డి తో కలిసి మంత్రి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేను గతంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడూ కేరళ రాష్ట్రంలో స్థానిక సంస్థల పరిస్థితులను చూశామని, అక్కడికి, ఇక్కడికి చాలా వ్యత్యాసం ఉందన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎంపీటీసీల నుంచి నామినేషన్ వేసిన విషయం నా దృష్టికివచ్చిందని, సీఎంతో మాట్లాడడం జరిగిందని, నిధులు, విధులు ఇవ్వాలని కోరడడం జరిగిందన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసంతో ఎంపీటీసీ ఫోరం ప్రతినిధులు నామినేషన్ విత్ డ్రా చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎంపీటీసీల ఫోరం ప్రతినిధులు తమ సమస్యలను తెలిపేందుకు సీఎంతో మాట్లాడించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి జితేందర్ రెడ్డి ఇంటికి వెళ్లడం అంటేనే కాంగ్రెస్ లోకి ఆహ్వానించడమేనని మంత్రి అన్నారు. జితేందర్ రెడ్డి గతంలో ఎంపీగా ఉండి పార్లమెంట్ లో రాష్ట్ర సమస్యలను ప్రస్తావించి పరిష్కరించడానికి కృషి చేశారని తెలిపారు.

ఆయనకు టికెట్ రాకపోవడం బాధకరమన్నారు. బీజేపీ ఆయనకు అన్యాయం చేసిందన్నారు. రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గడిల కుమార్ మాట్లాడుతూ గతంలో పలు ప్రభుత్వాలకు మా సమస్యలు విన్నవించుకున్నా పట్టించుకోలేదన్నారు. ఇటీవలే రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసుకొని స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పోటీ చేయాలనే ఉద్దేశంతో నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందన్నారు. మా సమస్యలను పరిష్కారం కోసం సీఎంతో మాట్లాడిస్తామని చెప్పడంతో మేము నామినేషన్లు విత్‌అడ్రా చేయడం జరిగిందన్నారు.సీఎంతో కలిసి మాట్లాడిన తర్వాత మా ఫోరం తరపున ఎన్నికల్లో పూర్తిగా సహకారం అందిస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు రవీందర్, వినోద్ కుమార్, ఎస్పీ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా ఇసుక దందా



- ఇసుక అనుమతుల పేరుతో పైసల్ వసూల్

నవతెలంగాణ-గండీడ్

సీసీ రోడ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా మండలంలో జోరుగా కొనసాగుతుంది.గురువారం మండలంలోనిరంగారెడ్డి పల్లి వాగు నుండి నిత్యం అనుమతి పేరుతో పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఇసుకను తోడేస్తున్నారు.అక్రమ ఇసుక రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోయింది.గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్ల కోసం ఇసుకను రవాణా చేయాలని సదరు పంచాయతీరాజ్ ఏఈ ద్వారా వర్క్ ప్రొసీడింగ్స్ తీసుకొని బ్యాంకు ద్వారా చలానా చెల్లించి,అనంతరం మండల తహసీల్దార్ నుండి అధికారికంగా అనుమతులు తీసుకుంటారు.ఇదే అదునుగా రెవెన్యూ అధికారులు వర్క్ ప్రొసీడింగ్స్ లేని ట్రాక్టర్ల యజమానుల నుండి ఒక ట్రాక్టర్ వెయ్యి నుంచి రెండు వేలు వసూలు చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా,ప్రభుత్వ ఆదా యానికి గండి కొడుతూ, తమ జేబులు నింపుకొని అను మతులను గత రెండు వారాల నుంచి కొనసా గిస్తున్నారని ట్రాక్టర్ యజమానులు వాపో తున్నారు.ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అనుమతులతో ఇసుక రవాణా చేసే విధంగా నిబంధనలున్నాయి. రెండు గంటల తర్వాత నడుస్తున్న చూసి చూడనట్లు మామూళ్ల మత్తులో అధికారులు కొనసాగి స్తున్నారని,కొన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తి అయిన ఇంకా అనుమతులు కొనసాగు తున్నా యన్నారు. కొందరు ప్రజా ప్రతినిధుల ట్రాక్టర్లు ఎల ాంటి చలానా చెల్లించకుండా రెవెన్యూ అధికారుల చేతులు తడపడంతో సెలవు రోజుల్లో తప్ప నిత్యం ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ కార్యాలయంలో పాత పహణి కావా లన్నా, ధరణి భూమి రిజిస్ట్రేషన్ చేయాలన్న ,ఆఖరుకు స్టాంపు వేయాలన్నడబ్బు లేనిదే పని కాదు అన్నట్లుగా మండల తహసీల్దార్ కార్యాలయం లో కొనసాగుతుందని మండల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.అదేవిధంగా మన ఇసుక -మన వాహనం పాలసీ మండలంలో కూడా అమలయ్యే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని, ఇసుక పాలసీఅమలు అయ్యుంటే ఇసుక గ్రామాల్లో ఇల్లు కట్టుకునే నిరుపేదలకు తక్కువ ధరకే ఇసుక లభించేదని,ప్రభుత్వ పనులకే కాకుండా గ్రామాల్లో గృహ నిర్మాణం చేపడుతున్న ప్రజలకు కూడా ఇసుక రవాణాకు అనుమతివ్వాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

బాలానగర్ తహసీల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల పెత్తనం ?



బాలానగర్ :మండల తహసీల్దార్ కార్యాలయంలో భూ ములకు సంబంధించిన ఏ పత్రం కావాలన్నా ప్రైవేటు వ్యక్తిగా పెత్తనం జరుగుతుంది. పేరుకు మాత్రమే మీ సేవ కేంద్రంలో కుల, ఆదాయం భూమికి సంబంధించిన పత్రాలు లభిస్తాయి. ఇక్కడ జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. అంతా రికార్డు గదిలో ప్రైవేటు వ్యక్తి తంతు జరుగుతుంది. ఏ పత్రం కావాలన్నా డబ్బులు ఇవ్వాల్సిందే లేనిదే పత్రం బయటికి రాదు. రికార్డు గదిలో పని చేసే వ్యక్తి భూమికి సంబంధించిన రికార్డులను బయట జిరాక్స్ తీయడం ప్రైవేటు వ్యక్తులకు సూచించడం లాంటివి జరుగుతుంది. భూములకు సంబంధించిన పాత రికార్డులు కావాలన్నా రికార్డ్ గదికి వెళ్లాల్సిందే డబ్బులు ఇస్తే చాలు ఏ భూమికి సంబంధించిన ఏ గ్రామానికి సంబంధించిన పత్రాలను సూచించారు. ఈ వ్యవహారం అధికారులకు తెలియకుండా జరుగుతుందా ఎప్పటినుండి జరుగుతుందో తెలియదు.

రికార్డు గది వ్యక్తిపై ఫిర్యాదులు వచ్చాయి.
తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి

భూములకు సంబంధించిన రికార్డు గది డిప్యూటీ తాసిల్దార్ ఆధీనంలో ఉంటుందని మొత్తం ఆ వ్యవహారం నాయ భూ తాహసీల్దార్ చూసుకుంటుంది. రికార్డు గది వ్యక్తిపై ఫిర్యాదులు వచ్చాయి.

కోరం లేక అవిశ్వాస తీర్మానం ఆగిపోయిందా?

- సమాచారం కోసం పోన్‌చేస్తే డైరెక్టర్ రా ఫోన్ స్విచ్ ఆఫ్
- ఒక డైరెక్టర్ కిడ్నాప్
- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



నవతెలంగాణ- బాలానగర్


బాలానగర్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ డీసీఎంఎస్ పట్ల ప్రభాకర్ రెడ్డి పై తీర్మానం డైరెక్టర్లు పెట్టడంతో నిలిచి పో యిన వ్యవహారం అవిశ్వాస తీర్మానానికి 9 మంది డైరెక్టర్లు ఉండా లని తెలిసింది. కేవలం 7 మంది ఉండటం తో అవిశ్వాస తీర్మానం ఆగి పోయింది. జిల్లా సహకార సంఘం సిబ్బంది విచారణ జరుపుతున్నారు. గత మూడు రోజుల నుంచి డైరెక్టర్ల ఫోన్లు స్విచ్ ఆఫ్ రావటంతో ఎటువైపు వెళ్లారో తెలియని పరిస్థితిలో ఉన్నారు. మరో డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డిని ఇటీవల కిడ్నాప్ చేసినట్లు భార్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తునారు . ఈ వ్యవహారం ఈనెల 16వ తేదీన అవిశ్వాస తీర్మానం జరిగేది జరగని తెలిసిపోతుంది జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ 16వ తేదీన తేల్చనున్నట్లు తెలిసింది.

రెండు పార్లమెంటు స్థానాలు కాంగ్రెస్‌వే

- ఎమ్మెల్సీ ఎన్నిక లాంచనమే
- నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చెర్మెన్ బాలజీసింగ్ ఠగూర్
- కాంగ్రెస్ అదిష్టానం మంచి స్థానం కల్పిస్తోంది
- కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే

శాసన సభ ఎన్నికలు ముగిసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పెట్టేందుకు ప్రభుత్వం తరితపిస్తోంది. ఇప్పుడే ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిపికేషన్ వచ్చింది. పార్లమెంటు ఎన్నికలు త్వరలో రాబోతున్నాయి. ఎన్నికలు ఏవేమైనా గెలిచేది కాంగ్రెస్ అభ్యర్థులే. ప్రజలలో ఎవరు ఉంటారో వారినే గెలిపిస్తారు. ఇప్పటికే ఎమ్మెల్సీకి నోటిఫికేషన్ వచ్చింది. తెలంగాణలో ఉన్న 17 ఎంపీ స్థానాలకు త్వరలోనే నోటిఫికేషన్ రానున్నది. నిత్యం ప్రజల కోసం పరితపించే నాయ కులను ప్రజలే గెలిపించుకుంటారు. ఇది ప్రజాస్వామ్యంలో ఎన్నో సార్లు రుజువయ్యింది. మునుముందు అదే జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.ఎన్నికల సమయంలో రాజకీయ పరిస్థితులపై ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



నవ : వచ్చే ఎమ్మెల్సీ, పార్లమెంటు ఎన్నికల్లో విజయం ఎలా సాధిస్తారు ?

కసిరెడ్డి : ఎన్నికలు ఏవయినా...గెలిచేది కేవలం కేంగ్రేస్ పార్టీకి చెందిన నాయకులే. ఎవరైనా నేల విడిచి సాముచేస్తే.. ప్రజలు ఓడిస్తారు. బీఆర్ఎస్ చేసింది అదే. మహబూబ్‌నగర్ పార్లమెంటు పరిధిలో ఏడు స్థానాల ఉండగా మొత్తం కాంగ్రెస్ గెలిచింది. ఇక్కడ బీఆర్ఎస్‌కు చోటు లేదు. ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు సీడబ్ల్యూసీ మెంబరు వంశీచంద్‌రెడ్డి ఈ ప్రాంతంలో తెలియని వారు లేరు. ఆయనే పార్లమెంటు బరిలో నిలిచారు. అందుకే ఆయన గెలుపు ఖాయం. నాగర్‌కర్నూల్‌లోనూ... కాంగ్రెస్ గెలిచి తీరుతోంది. ఇక నేను ఎమ్మెల్సీగా ఉండి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రాజీనామా చేసిన స్థానంలోనూ.. కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి గెలిచి తీరుతారు.ఇప్పటికే ఆయనకు ఉమ్మడి జిల్లాలో స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతు లభిస్తోంది.మేజార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు కాంగ్రెస్‌లోకి వచ్చారు. కౌన్సిలర్‌లు సైతం కాంగ్రెస్ వైపు నిలుస్తున్నారు.

నవ : ఎమ్మెల్సీ స్థానాన్ని ఉద్యమకారుడు బాలాజీ సింగ్‌కు వస్తుందని అందరు అనుకున్నారు కదా ?

కసిరెడ్డి : నిజమే నేను కూడ ప్రయత్నం చేశాను. అయితే సాంకేతిక సమస్యల వల్ల మన్నె జీవన్‌రెడ్డికి అవకాశం ఇచ్చారు. తెలంగాణ ఉద్యమ కారుడు బాలాజీసింగ్‌కు మరో అవకాశం ఖచ్చితంగా వస్తోందనే నమ్మకం నాకు ఉంది. ఇప్పటికే అదిష్టానం దృష్టిలో ఈ విషయం ఉంది.

నవ: ఎమ్మెల్సీగా పనిచేశారు. ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నారు . మీకు రాజకీయాలు ఎలా అనిపిస్తున్నాయి ?

కసిరెడ్డి: నేను విద్యారంగం నుంచి వచ్చాను. విద్యారంగం రాజకీయాలు రెండు భిన్నమైనవి. రెండిటిని మనం పోల్చుకోలేం. అయితే ఎమ్మెల్సీ కంటే ఎమ్మెల్యేగా ప్రత్యక్షంగా సేవ చేసే అవకాశమున్నది. నేను ఇప్పటికే అనేక మండలాలకు నిధులు ఇచ్చి అభివృద్ధికి దోహదం చేస్తున్నాను. కల్వకుర్తి మండల పరిధిలో ఇప్పటికే సీసీ రోడ్ల కోసం రూ. 11 కోట్లు విడదల చేశాం. వెల్దండకు రూ. 10 కోట్లు, కల్వకుర్తి మున్సిపాల్టీకి 10 కోట్లు, ఆమన్‌గల్‌కు రూ. 10 కోట్లు, 8.40 కోట్లను వివిధ గ్రామాలకు సీసీ రోడ్లకోసం ఖర్చు చేశాను.

నవ : గత పాలకులకు ఇప్పటి వారికి తేడా ఏమిటి ?

కసిరెడ్డి : చాల తేడా ఉంది. గతంలో ఐదేళ్లలోనూ ఇంత పెద్దమొత్తంలో నిధులు రాలేదు. ఇది ప్రజా పాలన. గతంలో ఉన్న రాక్షస పాలన పోయింది. ప్రజా పాలన వచ్చింది. ఇక ముందు మరిన్ని నిధులు తెచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కోసం శాయిశక్తులా కృషి చేస్తానన్న నమ్మకం నాకున్నది.

నవ : మీరు ప్రజలకు ఇచ్చే పిలుపు ఏమిటి ?

కసిరెడ్డి : గతంలో పాలన ఇప్పటి పాలన ప్రజలు పరిశీలిస్తున్నారు. ముఖ్యంగా అహంకారం పెరిగి ప్రజలను మరిచిన నాయకుల వల్లనే బీఆర్ఎస్ ఓడింది. ప్రజలు బాగా గుర్తించాలి. ప్రజాసేవలకునే ఆధరించాలి. వారికే అవకాశం కల్పించాలి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శుక్రవారం | మార్చి 15, 2024 | www.navatelangana.com

ఘనంగా వేంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలు

నవతెలంగాణ : వనపర్తి



పట్టణంలోని వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి గురువారం పాల్గొని స్వామీ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త అయ్యలూరి రఘునాథ శర్మ, పూజారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. హోమంలో పాల్గొని పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం బ్రహోత్సావాల నిర్వాహకులను, పూజారులను సత్కరిం చారు.రావుల వెంట మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్ ఉంగ్లమ్ అలేఖ్యా తిరుమల్, నందిమల్ల అశోక్, యాదయ్య, బాలయ్య, అమరేందర్ ఉన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ నిధులపై విచారణ

నవతెలంగాణ - వనపర్తి



వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో అధికార దుర్వినియోగం, అడ్డగోలు చెల్లింపులు అని వచ్చిన వార్త పై సమగ్ర విచారణ నిర్వహించాల్సిందిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధికారులకు ఆదేశించారు. మార్చి 13న ప్రముఖ దినపత్రికలో వచ్చిన అడ్డగొలు చెల్లింపులు వార్తపై వైద్య శాఖ డిప్యూటీ డిఎంహెచ్ఒ , సిబ్బందినీ గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ కు పిలిపించి సంజాయిషీ కోరారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖకు వచ్చిన మొత్తం నిధులు, ఖర్చు చేసిన వివరాలతో కూడిన నివేదికను మూడు రోజుల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ను సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయం పై సమగ్ర విచారణ జరిపి పూర్తి నివేదికను సమర్పించాల్సినదిగా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ను ఆదేశించారు.

ప్రజాస్వామ్యంపై విశ్వాసం కల్పించాలి

- జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ : వనపర్తి



ప్రజాస్వామ్యంపై ప్రజల్లో విశ్వాసం కల్పించేలా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా, బాధ్యతతో విధులు నిర్వర్తించాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణి హాల్లో పార్లమెంటు ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి తో కలిసి నోడల్ అధికారులు, సెక్టరియల్ అధికారులు, ఎస్.ఎస్.టి/ఎఫ్.ఎస్.టి బృందాలు, పోలీస్ అధికారులు తదితర ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణ బాధ్యతల పై అవగాహనా, శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమల్లోకి వస్తుందని, నోడల్ అధికారులతో పాటు ప్రతి ఒక్క సిబ్బంది వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలనీ ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పని చేసే సిబ్బంది తెలిసి తెలియక చేసే తప్పులకు సైతం అవకాశం ఇవ్వకూడదని చెప్పారు. అందరూ భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) నిబంధనలకు అనుగుణంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పని చేయాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే తొలి 24, 48, 72 గంటల్లో తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో నోడల్ అధికారికి సంబంధించిన విధులు వారి బాధ్యతలను వివరిస్తూ ప్రొజెక్టర్ పై చూపిస్తూ అవగాహన కల్పించారు. శాంతి భద్రతల సమస్యలు



తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. అధికారులంతా సమన్వయం చేసుకొని ఎన్నికల విధులు నిర్వహించాలని, అప్పుడే సమస్యలు రాకుండా చేయవచ్చని చెప్పారు. ఓటు ప్రాధాన్యత, ఓటు హక్కుపై స్వీప్ యాక్టివిటీ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, సీ విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం, పోస్టల్ బ్యాలెట్ అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. నోడల్ అధికారులు వారి విధులు జాగ్రత్తగా నిర్వహించాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఈవీఎంల తరలింపు, అదేవిధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సెక్టర్ అధికారులకు వాహనాల కేటాయింపు, పోలింగ్ సిబ్బందికి కావల్సిన వాహనాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. జీపీఎస్ ట్రాకింగ్ మానిటరింగ్ వాహనాలు కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. షెడ్యూల్ వెలువడిన తర్వాత ప్రజాప్రతినిధులు ప్రభుత్వ వాహనాలను వ్యక్తిగత, రాజకీయ సంబంధిత పనులకు వినియోగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు రాజకీయ నాయకులను కలవడం కానీ, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం కానీ చేయవద్దనీ అది ఎన్నికల ప్రవర్తన నియమావళి పరిధిలోకి వస్తుందన్నారు. ఎన్నికల క్యాంపెయిన్, రాజకీయ సమావేశాలను ఎస్.ఎస్. టి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా వీడియో తీయించాలని సూచించారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోని ఏ అభివృద్ధి పనులను మొదలు పెట్టడానికి వీల్లేదని సూచించారు. నోడల్ అధికారులందరినీ జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షిస్తారని, ఎన్నికల సంబంధిత కార్యకలాపాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించడం, బాధ్యతారహితంగా ప్రవర్తిస్తే చాలా తీవ్రంగా పరిగణించబడుతుందని, అమలులో ఉన్న ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోబడుతుందన్నారు. ఎన్నికల్లో భాగంగా పౌరుల నుంచి మొబైల్ యాప్ ద్వారా కానీ, ఇతర మాధ్యమాల ద్వారా కానీ వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి, చర్యలు తీసుకొని రిపోర్టు సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులందరికీ సీ విజిల్, ఈ ఎస్ఎంఎస్, ఎన్ కోర్ అప్లికేషన్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ అంశంలో పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా బెల్టు షాపుల విషయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు. బైండోవర్ కేసుల అంశంలో అధికారులు అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్క పోలీసు అధికారి ఎన్నికల విధుల్లో నిష్పక్షపాతంగా, జాగ్రత్తగా పని చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం. నగేష్, డీఎఫ్వో నవీన్, ఆర్డీవో పద్మావతి, డీఎస్పీ వెంకటేశ్వర్, అందరు నోడల్ అధికారులు, సెక్టర్ అధికారులు,ఫ్లైయింగ్ సర్వేవలెన్స్, విజిలెన్స్,వీడియో బృందాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ సీఎంఆర్ ధాన్యాన్ని వేగంగా పూర్తి చేయాలి

నవతెలంగాణ - వనపర్తి

కేంద్ర ఆహార సంస్థతో పాటు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు అందించాల్సిన పెండింగ్ సీ.ఎం.ఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులు, పౌర సరఫరాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2020-21, 2021-22 సంవత్సరాల్లో ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న 430 ఏసీకేల ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖకు అందించే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు . అదేవిధంగా 2022-2023 రబీ సీజన్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న 546 ఏసీకేలను కేంద్ర ఆహార సంస్థకు అప్పగించాలని చెప్పారు. 2023-24 ఖరీఫ్ సీజన్కు సంబంధించి 71 రైస్ మిల్లర్లు 4418 ఏసీకేల ధాన్యాన్ని కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. డిప్యూటీ తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణకు వెళ్లినపుడు రైస్ మిల్లర్లు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. అంతేకాకుండా తక్కువ నాణ్యత కలిగిన ధాన్యాన్ని స్థానంలో మంచి ధాన్యాన్ని రీప్లేస్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం. నగేష్, డీసీఎస్వో నగేశ్, రైస్ మిల్లర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'రైతులకిచ్చిన హామీలను అమలు చేయాలి'



నవతెలంగాణ - వీపనగండ్ల

కేంద్ర ప్రభుత్వం గత సంవత్సర క్రితం ఆందోళన చేస్తున్న సందర్భంగా రైతు నాయకులకు రాతపూర్వకంగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ నందుకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రైతులకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, రుణమాఫీ చేయాలని కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించికోవాలన్నారు.రైతులకు పదివేల పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు.2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించాలని రైతులకు సూచించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయకుండా కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు సంఘం అధ్యక్షులు వెంకటయ్య కోశాధికారి వెంకటయ్య రైతు సంఘం నాయకులు ఈశ్వర్, సిహెచ్ వెంకటయ్య, రామకృష్ణ, బత్తుల రాముడు, వెంకటేశ్వర గౌడ్, గోపి, కృష్ణయ్య వీరబాబు, వెంకటస్వామి, బాలపేరు తదితరులు పాల్గొన్నారు

ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి



నవతెలంగాణ - ఆత్మకూరు

ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ అన్నారు. గురువారం అమరచింత మండల పరిధిలోని సింగం పేట ఉపాధి కూలీలతో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉపాధి హామీకి కేవలం 66 వెల కోట్ల నామమాత్రం బడ్జెట్ ఏమాత్రం కూలీల పొట్ట నింపదని వారు విమర్శించారు. కనీసం ఏడాదికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ పెట్టాలని డిమాండ్ చేశారు. వేసవికాలం కరవుదుష్ట ఎటువంటి పనులు నడవవని గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పేదల కడుపు నింపుతున్నదని అటువంటి ఉపాధికి తూట్లు పొడిచే విధంగా బీజేపీ ప్రభుత్వం పథకాన్ని నీరుగార్చే విధంగా ఉన్న చర్యలకు స్వస్తిఫలకాలని కోరారు. రోజు కనీస కూలి 272ప్రభుత్వం నిర్ణయించిందని, రోజుకు 600/-ఇవ్వాలన్నారు.ఏడాదికి 200 రోజుల పాటు పని దినాలను పెంచాలన్నారు. కొలతల పద్ధతిని రద్దు చేయాలన్నారు.ఎండాకాలం ఉన్నందున. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో కూలితోపాటు అదనంగా సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో టెంటు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ మంచినీటి వసతి ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరచేయాలని కోరారు.ప్రతి గ్రామంలో పంచాయతీ తరపున వాటర్ ట్యాంకుల ద్వారా ఉపాధి కూలీలకు మంచినీళ్లను సరఫరా చేయాలని జీవో ఉన్న అధికారులు అమలు చేయడం లేదని వాపోయారు. పెండింగ్ లో ఉన్న కూలీల డబ్బులకు నిధులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెంకటేష్. నర్సింహా. ఉపేంద్ర సావిత్రి. ఆశమ్మ, అనిత, పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు



నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో గత నెల 27న ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు గురువారం ముగిశాయి. పట్టణంలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒకటి ప్రభుత్వ జూనియర్ కళాశాల, రెండవది వికాస్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు 324 మంది విద్యార్థులు, వికాస్ జూనియర్ కళాశాల యందు 153 మంది విద్యార్థులు మొత్తం 477 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. దీనితో గురువారంతో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగివాయని తెలిపారు.

మృతుడి కుటుంబం సభ్యులకు పరామర్శ



నవ తెలంగాణ - ఆత్మకూరు

మక్తల్ నియోజకవర్గం అమరచింత మండలంలోని కొంకనోని పల్లే గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజు గారి మాతృమూర్తి కుర్మయ్యగారి అనంతమ్మ మృతి చెందారు.విషయం తెలుసుకుని ఆమె పార్థీవ దేహానికి మక్తల్ ఎమ్మెల్యే శ్రీ వాకిటి శ్రీహరి పూలమాల వేసి నివాళులర్పించారు.కాంగ్రెస్ పార్టీ అమరచింత మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి ,కురుమూర్తి,భగవంత్ రెడ్డి,రాఘవచారి,చెన్నారెడ్డి,గాలప్ప ,గోవర్ధన్, రఘువర్ధన్ రెడ్డి ,హన్మంతు నాయక్ మహేష్ ,వెంకటన్నగోవింద్ ,లింగన్న ,అంజన్న , దండు శ్రీను కొంకనొని పల్లె గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లలో వసతుల కరువు

- నీటి సమస్యలు తీర్చండి...
- తహశీల్దార్‌తో వివరించిన మండల సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం మండల కేంద్రంలో ఇటీవల లబ్దిదారులకు ఇచ్చిన డబుల్ బెడ్రూం ఇండ్లలో వసతుల ఏర్పాట్లు కరువయ్యాయని సీపీఐ(ఎం) మదనాపురం మండల కార్యదర్శి వెంకట్రములు అన్నారు.గురువారం ఆయన ఇండ్లను పరిశీలించి సమస్యలపై మాట్లాడారు.పేరుకు ఇచ్చినాం అన్నట్లుగా వ్యవహరించిన మండల బిఆర్ఎస్ నాయకుల ద్వారా ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదన్నారు.అక్కడ నివసిస్తున ప్రజలు వారి బాత్రూమ్ల ద్వారా వెళ్ళే నీళ్ల కనెక్షన్లు ఇప్పటికీ ఇవ్వకపోవడం దారుణమన్నారు.తాగునీటికి అక్కడి వాసులు లబోదిబోమంటుంటే వారిపై స్థానిక అధికారులు కన్నెత్తి చూడకపోవడం పట్ల అంతర్యం ఏంటని వాపోయారు.ఈనెల 7వ తేదీన సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు సందర్శించారని ,ఆరోజు వచ్చిన సమస్యల మీద స్థానిక ఉన్న ఎమ్మార్వోకి, మదనపురం గ్రామ సెక్రెటరీకి సమస్యను వివరించిన కూడా ఈరోజు నాటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఈరోజు నాటికి డబుల్ బెడ్ రూమ్లలో నివసిస్తున్న ప్రజలకు ఒక్కరోజు కూడా వాటర్ ట్యాంక్ తో వారి దాహాన్ని తడపలేదని ఏద్దేవా చేశారు. డ్రైనేజీ వ్యవస్థ కూడా రోడ్డు మీదనే పారుతుందన్నారు. సామాన్య ప్రజలకు అన్యాయం జరుగు తుందని ఆరోపించారు. అధికారులు ప్రజల ఇండ్లను సందర్శించి వసతుల ఏర్పాట్లను కల్పించాలని స్థానిక తహశీల్దార్ అబ్రహం లింకన్ కి వివరించారు. కార్యక్రమంలో నాయకులు కోటకొండ చెన్నయ్య, వెంకటేష్,చిరంజీవి, మొగిలి, సత్యనారాయణ.విష్ణు,ఇండ్ల వాసులు తదితరులు పాల్గొన్నారు.

యువజన మండల ఉపాధ్యక్షులుగా శేఖర్

నవ తెలంగాణ - వెల్దండ



యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా చొక్కన్నపల్లి గ్రామానికి చెందిన దూళ్ళ శేఖర్ ను నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను జారీ చేసి గురువారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ లు శేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా దూళ్ల శేఖర్ మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాలుగా యువజన కాంగ్రెస్ సామాన్య కార్యకర్తగా పనిచేస్తున్న నా నిబద్ధతను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులుగా తనను నియమించడం సంతోషంగా ఉందని శేఖర్ తెలిపారు. నాపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని అదేవిధంగా తన నియామకానికి సహకరించిన సిడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి లతో పాటు నియమించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్, జిల్లా అధ్యక్షులు కొడిదెల రాము, నియోజకవర్గ అధ్యక్షులు అనిల్ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ లకు ధూళ్ళ శేఖర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధికూలీలకు వసతులు కల్పిస్తాం

- వడదెబ్బ తగలకుండా సరైన జాగ్రత్త తీసుకుంటాం
- ఉదయం 8 గంటలకి ఉపాధి కూలీలు పని చేసే ప్రదేశంలో ఉండాలి
- ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ సునీత,గ్రామ కార్యదర్శి నర్మదా

నవతెలంగాణ - పాన్‌గల్



ఉపాధి హామీ పనులు పనిచేస్తున్న కూలీలు తగిన వసతులు కల్పిస్తామని టెక్నికల్ అసిస్టెంట్ సునీత గ్రామ కార్యదర్శి నర్మద అన్నారు.గురువారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడుతూ మార్చి నెలలో ఎండ తీవ్రతగా ఉండడంతో కూలీలు ఉదయం 8 గంటల ఉపాధి కూలీలు పని ప్రదేశంల ఉండాలని కూలీలకు సూచించారు. ఎండ తీవ్రత ఉండడంతో తగిన వసతులు కల్పిస్తామని కూలీలకు సూచించారు పనిచేసే ప్రదేశంలో మంచినీటి వసతులు కల్పిస్తామని తగిన వసతులను కూలీలకు కల్పిస్తామనిసూచించారు. మీరు కేటాయించి పనులు టయానికి వచ్చి పనులు చేయాలని వారు సూచించారు ప్రతి కూలి కూడా పనులు గెలిపిస్తామని వారు సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం



నవ తెలంగాణ - వెల్దండ

ఆర్యవైశ్యుల చిరకాల కోరిక ఆర్యవైశ్య కార్పొరేషన్ చేయడం హర్షించదగ్గ విషయమని నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామ కృష్ణ అన్నారు. గురువారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి ఆర్యవైశ్య సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఎన్నికల సందర్భంగా ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీని 100 రోజుల లోపే అమలు చేసే విధంగా నిర్ణయం తీసుకోవడంపై నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ హర్షం వ్యక్తం చేశారు . కార్పొరేషన్ కోసం ఆర్యవైశ్యులు 10 సంవత్సరాలుగా దశల వారి ఆందోళనలు జరిపిన సంగతి అందరికీ తెలుస అన్నారు. కామారెడ్డి లో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం గొప్ప విషయమని అన్నారు. కార్పొరేషన్ తో ఆర్యవైశ్యులకు మేలు జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బలుస శ్రీరాములు, నాగర్ కర్నూలు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బిల్ల కంటి రవికుమార్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మచర్ల రమేష్ జిల్లాకోశాధికారి శివ జగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగులపల్లి శ్రీధర్, వెల్దండ అధ్యక్షుడుఉప్పు ఆంజనేయులు,నాయకులు మిరియాల రాజయ్య తదితరులు ఉన్నారు.

నైతిక విలువలతో పార్టీ ప్రతిష్టిత పెంచాలి

- ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ రెడ్డినీ గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇద్దాం
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి : నైతిక విలువలతో పార్టీ ప్రతిష్టతను పెంచాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు సూచించారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ జెడ్పిటిసి, ఎంపీటీసీలు, కౌన్సిలర్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ మన నియోజకవర్గంలో ఉన్న ఓటర్స్ అందరూ మన అభ్యర్థి నవీన్ రెడ్డికి మద్దతు ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నవీన్ రెడ్డిని గెలిపించి అదే స్ఫూర్తితో రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష పాత్ర ప్రజలకోసం పోషించడం తనకు ఇష్టమని ఆయన అన్నారు. స్థానిక సంస్థల హక్కుల కోసం పాటుపడతానని, జిల్లాలోని వారందరూ తనకు సంపూర్ణ మద్దతు ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తనకు టికెట్ కేటాయించిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశములో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్ రామి రెడ్డి, రావుల.చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శుక్రవారం | మార్చి 15, 2024 | www.navatelangana.com

బీఎల్‌వీ సెట్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ దరఖాస్తులు

నవ తెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో చదువుకోవాలని ఆసక్తికర 6, 7, 8, 9వ తరగతి విద్యార్థులు బాలుర గురుకుల పాఠశాలలో మిగిలిన తరగతి ఈనెల 23 లోగా బీఎల్‌వీ సెట్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అకుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మండల పరిధిలోని వివిధ పాఠశాలలోని ఉన్నత పాఠశాలలో 6, 7, 8, 9వ తరగతులలో చదువుతున్న విద్యార్థులు గురుకుల పాఠశాలలో మిగిలిపోయిన సీట్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే లక్ష్యం'



నవతెలంగాణ - ఊరుకొండ

బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ఆశాజ్యోతిగా పిలవబడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే లక్ష్యంగా జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసానీ అనిల్ రెడ్డి ముందుకు వెళుతున్నాడని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం మండలంలోని బొమ్మరాశిపల్లికి చెందిన కాటమొని కృష్ణయ్య(40) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం రూ.5వేల బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్వాల్ రెడ్డి, మొక్తాల చంద్రశేఖర్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు తాడెం ఆంజనేయులు, శేఖర్ గౌడ్, మల్లేష్ గౌడ్, వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, బాల్‌రామ్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- కాంప్లెక్స్ హెచ్‌ఎం మల్లికార్జున్



నవతెలంగాణ -తెలకపల్లి

ప్రభుత్వ పాఠశాలల్లోని నాణ్యమైన విద్య అందించబడుతుందని, ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తీసుకురావాలని, సమాజ అభివృద్ధికి తమ తోడ్పాటును అందించాలని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మల్లికార్జున్, హెచ్‌ఎం ఎం.కుమార్‌లు అన్నారు. గురువారం మండల పరిధిలోని బొప్పల్లిలో ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్యఅతిథిగా కాంప్లెక్స్ హెచ్‌ఎం మల్లికార్జున్, ఆలేరు హెచ్‌ఎంలు సత్యనారాయణ, బాలయ్య పాల్గొని పాఠ్యాంశాలను చక్కగా బోధించిన విద్యార్థి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. డీఈఓగా శిరీష, ఎంఈఓగా బిందుశ్రీ, హెచ్‌ఎంగా రక్షిత, 19మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సునీల్‌కుమార్, శ్రీనివాసులు, ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

23, 24 మహిళా వికలాంగుల సదస్సు



కందనూలు : జిల్లా కేంద్రంలో గురువారం ఎన్‌పీఆర్‌డీ వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కోట్ల గౌతమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 23, 24 తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర మహిళా వికలాంగుల సదస్సును విజయవంతం చేయాలన్నారు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో మహిళా వికలాంగులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ వికలాంగుల సంఘం నాయకులు నారాయణ, వెంకటయ్య, సత్యనారాయణ, పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

కందనూలు : జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ కార్పొరేషన్ కోసం ఆర్యవైశ్యులు 10ఏండ్లుగా దశల వారి ఆందోళనలు నిర్వహించిన సంగతి అందరికీ తెలుసన్నారు. కామారెడ్డిలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం గొప్ప విషయం ఇది ఆర్యవైశ్యులకు మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బలుస శ్రీరాములు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బిల్ల కంటి రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మచర్ల రమేష్, జిల్లా కోశాధికారి శివ జగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగులపల్లి శ్రీధర్, వెల్దండ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కొట్టే కృష్ణయ్యపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్



తెలకపల్లి : మండల పరిధిలోని రాకొండలో గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కారోబార్ బాలరాజుపై అకారణంగా దాడి చేసి విధులకు ఆటంకం కలిగించిన కొట్టే కృష్ణయ్యపై చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో కొట్టే కృష్ణయ్యపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులపై అనేక గ్రామాల్లో అకారణంగా దాడులు చేస్తున్నారని, ఈ దాడులను గ్రామపంచాయతీ యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు మల్టీ మల్టీపర్పస్ విధానంతో పనిచేస్తున్నారని, వారికి ఎలాంటి అధికారాలు లేకున్నా ప్రజలు అర్థం చేసుకోకుండా వారిపై దాడి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.

ఇప్పటికైనా పోలీసులు విచారణ చేసి కొట్టే కృష్ణయ్యపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో ఎంపీడీవో కార్యాలయం ముందు బాధితునికి న్యాయం జరగాలని ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్, మండల అధ్యక్షులు ఎండి సైదులు, కార్యదర్శి లింగస్వామి, మండల నాయకులు సతీష్, వెంకటేష్, రాములు, జాంగిర్ పాల్గొన్నారు.

రేపు జాతీయ లోక్ అదాలత్



నవ తెలంగాణ- కందనూలు

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మొదటి జాతీయ లోక్‌అదాలత్‌ను శనివారం జిల్లా కోర్టు భవన సముదాయంలో అలాగే కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ కోర్టు భవనాల సముదాయాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబు తెలిపారు. రాజీ మార్గమే రాజ మార్గమని రాజీ అవ్వదగు క్రిమినల్ కేసులు, భూ తగాదా కేసులు, మోటారు వెహికల్ ఏక్సిడెంట్ కేసులు, బ్యాంక్ కేసులు, బీఎస్ఎన్ఎల్ కేసులు, పెట్టీ కేసులు రాజీ చేసుకోవచ్చని, భూతగాదాకు సంబంధించిన కేసులు రాజీ అయినప్పుడు కోర్టు ఫీజు వాపసు ఇవ్వబడుతుందన్నారు. ఇరు వర్గాలు రాజీ కావడం వల్ల సమయాభావం, ఖర్చులు తగ్గించుకోవచ్చునన్నారు. క్రిమినల్ కేసులలో రాజీ అయితే చదువుకునే విద్యార్థులు, గవర్నమెంట్ ఉద్యోగాలకు ఎటువంటి ఇబ్బంది ఏర్పడదని, కేసులు రాజీ కావడం వలన కక్షిదారులకు, ఇరువర్గాల వారికి సుఖ సంతోషాలతో జీవించవచ్చన్నారు. లోక్ అదాలత్‌లో రాజీ అయితే ఇరు వర్గాలు గెలిచినట్లే అవుతుందని జిల్లా జడ్జి తెలిపారు.

దేశవ్యాప్తంగా రైతుల రుణమాఫీ చేయాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు

నవతెలంగాణ- కందనూలు

దేశవ్యాప్తంగా రైతాంగానికి ఉన్నటువంటి అన్ని రకాల అప్పులను ఒకేసారి మాఫీ చేయాలని అఖిల భారత కిసాన్ సభ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌక్ దగ్గర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతాంగం పంటలకు గిట్టుబాటు ధర రాక కరువులు, అకాల వరదల వలన రైతులు గత కొన్నేళ్లుగా తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూడుకుపోయారన్నారు. కాబట్టి తక్షణమే దేశవ్యాప్తంగా రైతాంగానికి ఉన్నటువంటి అప్పులను ఒకేసారి మాఫీ చేసి రైతాంగాన్ని రుణ విముక్తులను చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు సంఘాలకు రాసి ఇచ్చిన హామీలను అమలు చేయాలని 60ఏళ్లు దాటిన ప్రతి రైతుకు పదివేల రూపాయల పింఛన్ ఇవ్వాలన్నారు. విద్యుత్ సవరణ చట్టాన్ని వాపస్ చేసుకోవాలని, కార్మిక కోడ్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా రైతులు పండించిన పంటలకు శాస్త్రీయంగా మద్దతు ధరలు



నిర్ణయించకపోవడంతో ప్రత్యేక దాదాపుగా నాలుగు లక్షల కోట్ల రూపాయలు భారత రైతాంగం నష్టపోతున్నారన్నారు. అదే సందర్భంలో కార్పొరేట్లు అంతే లాభాలతో ఉన్నారని ఆయన విమర్శించారు. దేశంలోని బీజేపీ నాయకత్వంలో నడుస్తున్న ప్రభుత్వం కార్పొరేట్లకు లాభాలు చేసే విధంగా ఉందని గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలు మాఫీలు చేశారని దుయ్యబట్టారు. దేశంలో రైతులు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనే విధంగా మద్దతు ధరలు నిర్ణయించి పార్లమెంటులో చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సహజ వనరులను సైతం భూమి నీరు గనులు అడవులు సముద్రాలు వీటన్నిటి సైతం కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నాలు పందుకున్నాయన్నారు. అట్లాంటి ప్రభుత్వాన్ని రాబోయే జనరల్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని, లేనిపక్షంలో భారత రాజ్యాంగాన్ని మారుస్తారని ఏక వ్యక్తి పాలన తీసుకొస్తారని ఆయన విమర్శించారు. ఢిల్లీలో గత కొన్ని రోజులుగా రైతాంగం తమ సమస్యలపై ఆందోళన నిర్వహిస్తుంటే గురువారం ఢిల్లీలో మహా పంచాయత్ సభ నిర్వహించేందుకు పర్మిషన్ ఇవ్వమంటే 50వేల మంది కన్నా ఎక్కువమంది రాకూడదని వాహనాలు ట్రాక్టర్లతో ఢిల్లీ లోపలికి రైతులు రావద్దని అనేక షరతులతో పర్మిషన్ ఇవ్వటానికి ఇది ప్రజాస్వామ్యం లేక నియంతత్వమని ఆయన దూయబట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పోదిల రామయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేష్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.సత్యనారాయణ, సీఐటీయూ నాయకులు సురేష్, రైతులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కారల్‌మార్క్స్ వర్ధంతి

నవతెలంగాణ- కందనూలు

శ్రామిక ప్రజల మార్గదర్శి సమసమాజ నిర్మాణ సిద్ధాంతకర్త కారల్ మార్క్స్ అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి.అశోక్ అన్నారు. గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ 141వ వర్ధంతిని జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పెట్టుబడిదారి శక్తులు కార్మికులను ఏ రకంగా దోచుకుంటుందని తెలిపిన నాయకుడు కారల్ మార్క్స్ అన్నారు. శ్రమ విలువ అదనపు శ్రమకు వచ్చే లాభాలతో పెట్టుబడుదారులు ఏ రకంగా అభివృద్ధి చెందుతారో తెలిపారన్నారు. తన పెట్టుబడి గ్రంథంలో ఆర్థిక సంక్షోభాలు ఎలా ప్రారంభమవుతాయి, వాటి పరిష్కారం మార్గాలు ఏంటి అని తెలిపాడన్నారు. సమ సమాజ స్థాపనకై శ్రమించిన మహోన్నతుడని, ప్యారిస్లో కమ్యూనిజం పరిపాలన ఎలా ఉంటుందో రుచి చూపించిన నాయకుడన్నారు. దోపిడి వ్యవస్థ పోవాలంటే మార్క్స్ చూపిన మార్గమే సరైందన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సత్యనారాయణ, సురేష్, నరసింహ, శివరాం, నరేందర్ రెడ్డి, మనోహర్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని సీపీఐ లక్ష్మణాచారి భవన్‌లో ఘనంగా కారల్ మార్క్స్





141వ వర్ధంతి సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలనరసింహ మాట్లాడుతూ కారల్ మార్క్స్ గతంలో ఉన్న పెట్టుబడిదారి ఆర్థిక సిద్ధాంతానికి ఎదురులేదని ఈ ఒక్క సిద్ధాంతం ప్రపంచంలో ప్రజల కోసం పనిచేసే సిద్ధాంతమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్.ఆనందు జి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మధు గౌడ్, సీపీఐ టౌన్ కార్యదర్శి కపిలవాయి గోపీచారి, సీపీఐ టౌన్ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి, కొట్ర శేఖర్, నాయకులు చిన్నపాక శ్రీనివాసులు, బాలపేరు, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ 141వ వర్ధంతిని గురువారం కొల్లాపూర్‌లో సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివవర్మ మాట్లాడుతూ ఈ సమాజంలో పెట్టుబడిదారి శక్తులు కార్మికులను ఏ రకంగా దోచుకుంటుందని తెలిపిన నాయకుడు కారల్ మార్క్స్ అన్నారు. శ్రమ విలువ, అదనపు శ్రమకు వచ్చే లాభాలతో పెట్టుబడుదారులు ఏ రకంగా అభివృద్ధి చెందుతారో తెలిపారన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పి.రాజు, జల్లాపురం సురేందర్, బి.రాజు, భైరవ, శివ, చందు, రాము, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి



నవతెలంగాణ-తాడూర్

నాగర్‌కర్నూలు మండల పరిధిలోని వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకుండా శుక్రవారం 9.30గంటలకు పాఠశాలకు రావాల్సి ఉండగా 9.50 నిమిషాలైనా పాఠశాలకు రాలేదు. నవతెలంగాణ పాఠశాలను సందర్శించింది. విద్యార్థులే చదువుకుంటున్నారు. వీరిని స్వీపర్ మానిటరింగ్ చేస్తూ చదివిస్తున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు వేలకు వేలు జీతాలు తీసుకుంటూ పాఠశాలకు సరిగా రావడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండగా ఒక్కరు కూడా సమయానికి రాలేదు. నవతెలంగాణ డీఈఓకు సమాచారం అందిస్తే జీహెచ్‌ఎంకు తెలియపరుస్తానన్నారు. ఉన్నత అధికారులు పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణమని పలువురు వాపోతున్నారు.

పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయం



నవతెలంగాణ-అచ్చంపేట

పద్మశాలి సమాజం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్ గురువారం పేర్కొన్నారు. ఇప్పటివరకు ఉన్న కార్పొరేషన్లు కేవలం చేనేత ఆధారంగా ఉన్న పద్మశాలి, చేనేత కుటుంబాలకి మాత్రమే అందుబాటులో ఉండేవి. పద్మశాలి జనాభాలో అత్యధిక శాతం చేనేత వృత్తి వెలుపల ఉన్నారు. వారి సంక్షేమం, అభివృద్ధి కోసం పలు చర్యలు తీసుకోవలసిందిగా గత ప్రభుత్వాలను అభ్యర్థించినా ఏ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వృత్తి వెలుపల ఉన్న పద్మశాలీల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కొరకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 30లక్షల మంది పద్మశాలీలకు ఒక భరోసగా పని చేస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. పద్మశాలి కార్పొరేషన్ పద్మశాలి కుల బంధువులకి, ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తూ పద్మశాలి సమాజంలో అత్యంత వెనుకబడిన వారికి వెన్నుదన్నుగా నిలవాలన్నారు. పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన క్యాబినేట్ మంత్రులకు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు.

గంగపుత్ర కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

నవతెలంగాణ-బల్మూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 16 కులాలకు సంబంధించిన కార్పొరేషన్‌లలో గంగపుత్ర కార్పొరేషన్ ఏర్పాటు పట్ల మండల పరిధిలోని కొండనాగుల గంగపుత్ర సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణకు, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి, కాంగ్రెస్





ఫిషర్మేన్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయికుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అతి త్వరలోనే కార్పొరేషన్ చైర్మెన్, డైరెక్టర్‌లను నియమించి గంగపుత్రులకు ఆర్థికంగా చేయూత నివ్వాలని ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, గంగపుత్ర సంఘం కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

వంగూరు : మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో గంగపుత్ర కార్పొరేషన్ ఏర్పాటు చేసిన శుభసందర్భంగా నల్లమల్ల ముద్దుబిడ్డ మన ప్రియతమ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, గంగపుత్ర కార్పొరేషన్ ఏర్పాటు కోసం కృషి చేసినటువంటి కాంగ్రెస్ ఫిషర్మెన్ అధ్యక్షుడు మెట్టు సాయికుమార్‌కు రంగాపూర్ గంగపుత్ర పెద్దలు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర కాంగ్రెస్ కార్యకర్తలు, గంగపుత్ర సోదరులు పాల్గొన్నారు.

ఎన్‌వీ.రఘువీర్ ప్రతాప్‌కు కీర్తి పురస్కారం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కల్వకోల్ గ్రామానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు ఎన్‌వి.రఘువీర్ ప్రతాప్ సాహిత్య రంగంలో చేస్తున్న విశేష కృషిని గుర్తిస్తూ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారు బుధవారం కీర్తి పురస్కారానీ ప్రకటించినట్లు కీర్తి పురస్కార్ అవార్డు గ్రహీత ఎన్‌వి.రఘువీరు ప్రతాప్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వారికి ఈ పురస్కారం ప్రకటించడంపై కొల్లాపూర్‌కు చెందిన కవులు, రచయితలు ఆయనకు హర్షం ప్రకటించి, వారిని ఘనంగా సన్మానించి, అభినందించారు. కొల్లాపూర్ ప్రాంతం నుండి ఆయన ఈ కీర్తి పురస్కారం అందుకోవడం కొల్లాపూర్ ప్రాంతానికే కాక, నాగర్‌కర్నూల్ ప్రాంతానికే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో కొల్లాపూర్ సీనియర్ కవులు పెద్దూరి వెంకటదాసు, తెలుగు భారతి సంస్థ అధ్యక్షులు ఆమని కృష్ణ, కవులు, రచయితలు వేముల కోటయ్య, గడ్డికోపుల పరశు రాముడు, డా.భైరోజు శ్యామ్ సుందర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రాములు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో విజయం సాధించి వారి బంగారు భవితకు బాటలు వేసుకోవాలన్నారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా చక్కటి రిజల్ట్‌ను తీసుకురావాలని విద్యార్థులను కోరారు. పరీక్షలకై పూర్తి సన్నద్ధులను పాఠశాల ఉపాధ్యాయులు చేశారని, విద్యార్థులు అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. విద్యార్థులందరి బంగారు భవిష్యత్తు కోసం నిరంతరం ఆరాటపడే పాఠశాల ఉపాధ్యాయులందరూ విద్యార్థులు విజయం సాధించాలని ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. వీడ్కోలు పొందుతున్న పదో తరగతి విద్యార్థులు తమకు ఇంతకాలం బోధన చేసిన ఉపాధ్యాయులను శాలువాలు పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం పదో తరగతి పూర్తి చేసుకుని పాఠశాలను వీడుతున్నటువంటి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో, ఉపాధ్యాయులతో తమకు ఉన్నటువంటి అనుబంధాన్ని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెంట్లవెల్లి మండల ఎస్సై రామన్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వారికి పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానం చేసింది. అనంతరం ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో కష్టపడి చదవాలని ఇతరులకు పంచేకొద్దీ తరగనిది ఏమైనా ఉందంటే అది కేవలం విద్యేనన్నారు. అలాంటి చదువును చులకనగా చూడకుండా బాగా చదివి దేశానికి తమ సేవలను అందించాలన్నారు. ఈ మధ్యకాలంలో యువత గంజాయి, డ్రగ్స్ లాంటి వాటికి అలవాటు పడుతున్నారని, మీరు అలాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. పదో తరగతి పరీక్షల్లో అధిక మార్కులు తెచ్చుకుని పాఠశాలకు పేరు తేవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బలరామకృష్ణ రావు, ఉపాధ్యాయులు అర్జున్ గౌడ్, సివి.రావు, నరసింహ, శ్రీను, పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- బిజినేపల్లి

మండల కేంద్రానికి చెందిన. కమ్మరి బుచ్చమ్మ(65) అనే వృద్ధురాలు బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని బీఆర్ఎస్ మండల నాయకులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి గురువారం పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఎంపీటీసీ బాలస్వామి, పిట్టల బాల్రాజు, సాయి, వీరాచారి, సుధాకరాచారి, రిజ్వాన్, పరశురాములు, మంగి మురళి, మంగి కృపయా, తదితరులు ఉన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవ తెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని గుడ్ల నర్వ గ్రామంలో అంగన్వాడీ సెంటర్-3లో మార్చి 4వ తేదీ నుంచి 24వ తేదీ వరకు పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అంగన్వాడీ టీచర్ ఎస్.కళావతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురువారం చిన్న పిల్లలకు అన్న ప్రసరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సెంటర్‌లో దాదాపుగా పదిమంది విద్యార్థులు, గర్భిణీలు, బాలింతలు ఏడు మంది ఉన్నట్లు అంగన్వాడీ టీచర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చిన్న పిల్లలకు అదేవిధంగా గర్భిణీలకు, బాలింతలకు సంపూర్ణ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు.





అదేవిధంగా చిన్నపిల్లలకు కూడా వంట చేసి భోజనం పెడుతూపిల్లలకు చదువు కూడా చెబుతున్నామని ఆమె తెలిపారు.

కాబట్టి పిల్లల తల్లిదండ్రులు తమ వంతుగా తమ పిల్లలను అంగన్వాడీ సెంటర్లకు పంపించి వారికి చదువుతోపాటు క్రమశిక్షణతోకూడిన విద్యను అందిస్తామని ఆమె తెలిపారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

– జిల్లా అదనపు కలెక్టర్



నారాయణపేటటౌన్/ఉట్కూర్ : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు దరి చేరవని జిల్లా అదనపుకలెక్టర్ మాయాంక్ మిత్తల్ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లాలోని నారాయణపేట మండలం జాజాపూర్, ఊట్కూర్ మండలంలోని తిప్రా స్పల్లి గ్రామంలో శానిటేషన్, తాగునీటి సరఫరాపై తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పచ్చగా పరిశుభ్రంగా ఉంటేనే ఎలాంటి రోగాలు దరిచేరవని ప్రతిరోజు శానిటేషన్ పనులు చేయాలన్నారు. వేసవి వస్తున్నందున తాగునీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శును ఆదేశించారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఒంటిపూట బడులు

నవ తెలంగాణ – నర్వ

తెలంగాణలో శుక్రవారం నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం12.30 గంటల నుంచి పాఠశాలలను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఈ నిబంధనలు వర్తిస్తాయని విద్యాశాఖ పేర్కొంది. పదో తరగతి విద్యార్థులకు మాత్రం మినహాయింపు ఇచ్చింది.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

నవ తెలంగాణ – ఉట్కూర్

తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రత్యేక ఆహ్వానితులు పాలమూరు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ముదిరాజుల తరపున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చందాపురం రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపి ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

ఎన్నికలపై అవగాహన పెంచుకోవాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల వ్యయానికి సంబంధించి, విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా కలెక్టర్ సమావేశపు మందిరంలో ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ, వీవీ టి, వీ ఎస్ టీ, ఎం సీ, షీ, టీం లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా విధులు నిర్వహించే ఎన్నికల అధికారులకు శిక్షణకు సంబంధించి ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. జిల్లా ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ తో పాటు ఇతర అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన ప్రచార పూర్తి ఖర్చులపై దృష్టి పెట్టాలన్నారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా అభ్యర్థి చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణాలు ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, వాటిని పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలన్నారు. వీడియో సర్వే లైన్స్ టీమ్స్ అభ్యర్థులకు సంబంధించిన ర్యాలీలు, సభలను చిత్రీకరించి అక్కడ వేదిక, కుర్చీలు, బ్యానర్లు, తదితర వాటికి ఖర్చు వివరాలను అకౌంటింగ్ టీం అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ట్రేనర్ తో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవె న్యూ) అశోక్ కుమార్,ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్, ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్‌ల వద్ద అప్రమత్తంగా ఉండాలి

• అదనపు ఎస్పీ నాగేంద్రుడు



నారాయణపేటటౌన్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సరిహద్దు భద్రత చెక్ పోస్టులు ఏక్లాస్‌పూర్, జలాల్ పూర్ చెక్ పోస్ట్ లను అదనపు ఎస్పీ నాగేంద్రుడు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్ పోస్ట్‌ల దగ్గర పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వాహనాలు తనిఖీ చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రాత్రి సమయంలో వాహనాలు తనిఖీ నిర్వహించే సమయంలో రేడియం జాకెట్స్ వేసుకోవాలని, టార్చిలైట్స్ వినియోగించాలని పేర్కొన్నారు. బారికెట్స్ ఉపయోగించి వాహనాలు తనిఖీ నిర్వహించాలని తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి వాటి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు.ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, బంగారం, విలువైన వస్తువులు రవాణా జరగకుండా నిఘా ఏర్పాటు చేసి తనిఖీ నిర్వహించాలని తెలిపారు. చెక్ పోస్ట్‌ల దగ్గర పోలీస్ సిబ్బందికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసుకొని అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఎండల నుంచి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్స్ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు బోధించారు. పాఠశాల యాజమాన్యం నుంచి ప్రశంసలు అందుకున్నారు. కలెక్టర్‌గా టీ. సాహితీ, డీఈఓ గా ఖాదర్ మొహినోద్దీన్, ఎంఈఓగా ఉమ్మే సల్మా, పాఠశాల చైర్మన్‌గా మోయిజ్ అహ్మద్, కరస్పాం డెంట్‌గా పీ.సంజన, ప్రిన్సిపాల్‌గా రబియా సుల్తానా,పాఠశాల డైరెక్టర్లుగా సిద్ర, మనస్వి, పీఈటిలుగా భరత్, శివ, ఆక్షలు విధులు నిర్వహి ంచారు. 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పీ. ఉమా మనోహర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని 10వ తరగతి పరీక్షలలో జీపీఏ 10/10 శాతం సాధించాలని కోరారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి భవిష్యత్‌లో ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్నారు. పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు, జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్, సురేష్, పీపీ సతీష్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నర్వ : నర్వ మండలంలోని సిపూర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం



స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్య బోధనలు చేశారు. ప్రధానోపాధ్యాయులుగా రామన్న ,కలెక్టర్ గా పి హా ర్షవర్ధన్, డిఇఓ గా ఆర్ అశోక్,ఏఎంఓ గా హర్షవర్ధన్ రెడ్డి, ఎంఈఓ గా జగదీష్ తో పాటు సిబ్బందిగా సౌమ్య తదితరులు వ్యవహరించారు. సౌమ్య వ్యవహరించారు. అనంతరం వారి విధులను సమర్ధవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులకు బహుమతులను ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో సీ ఆర్ పీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రిష్ణా : మండలంలోని తంగడిగి, కుస్సీ, ముర్హరదొడ్డి, ప్రభుత్వ



ప్రాథమికోన్నత పాఠశాలల్లో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు జిల్లా అధికారిగా, ఎంఈఓలుగా, హెచ్ఎంలుగా ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థు లకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహు మతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్దలింగప్ప, సురేం దర్, ఈరన్న, ఉపాధ్యాయులు విర్పక్షపా, అనిల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఉట్కూర్ : మండల కేంద్రంలోని శ్రీరామ్ నగర్‌కి చెందిన పరంగి నర్సిములు భార్య రంగం జ్యోతి మృతి చెందింది. దీంతో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రూ. 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొక్కు లింగం, దశరథ్ , జమల , నరసింహ , శ్రీకాంత్ , రాజు , రాము, ఆర్. హనుమంతు , రవి తదితరులు పాల్గొన్నారు.



బాల్యవివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి : ఎస్పీ



నారాయణపేట టౌన్ :నారాయణపేట జిల్లాను బాల్య వివాహాలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. గురువారం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కార్యాలయం లోనీ కాన్ఫరెన్స్ హాలులో బేటి బచావో – బేటీ పడావో కార్యక్రమాన్ని మహిళా పోలీసులు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నారాయణపేట జిల్లాను బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చాలని అన్నారు. 18 సంవత్సరాలు పూర్తికానీ అమ్మాయిలు, 21 సంవత్సరాలు నిండని అబ్బాయిలు పెళ్లి చేసుకోరాదని, అంత కంటే ముందు వివాహం చేసుకుంటే శారీరకంగా, మానసికంగా అనారోగ్య సమస్యలు ఏర్పడుతాయని అన్నారు.బాల్య వివాహాలు జరిపించిన, సహకరించిన, ప్రోత్సహించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలు చేసుకుంటే పొక్సో కేసులు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించి బాల్య వివాహాలు అరికట్టాలని సూచించారు. చాలామంది విద్యార్థినులు చదువు పూర్తి చేయకుండానే కొన్ని కారణాలతో త్వరగా పెళ్లి చేసి పంపిస్తే తమ పని అయిపోతుందని, లేదా ఎక్కువ చదిపిస్తే చదువు అయిపోయేలోపే ఎవరితో అయినా ప్రేమ, ఆకర్షణకు గురై వెళ్లిపోతారని, ఎంత చదివినా పెళ్ళయితే వేరే ఇంటికి వెళ్తారని తల్లి తండ్రులు అలాంటి ఆలోచనల వల్ల విద్యార్థినుల చదువు మధ్యలోనే ఆగిపోతుందన్నారు. అలాంటి వారిని విద్య శాఖ అధికారుల సమన్వయంతో గుర్తించి జిల్లా పరిధిలో ఎక్కువ ఏ మండలంలో మిస్సింగ్ కేసులు ఎక్కువ నమోదు అవుతున్నాయో గుర్తించి అట్టి మండలాల పై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాలు, కళాశాలలో, స్కూళ్లలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించి చదువుకునే దిశగా వారికి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి చదువు కొనసాగే విధంగా చూడాలని పేర్కొన్నారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు జిల్లాలో పోలీస్ శాఖ సహకారం ఉంటుందని తెలిపారు. జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ లకు వచ్చే బాధిత మహిళలకు మొదటిగా అక్కడే కౌన్సెలింగ్ ఇచ్చి వారి జీవిత లక్ష్యంపై ఆసక్తి కల్పించి ఆత్మస్థైర్యాన్ని పెంచి మెరుగైన జీవనానికి భరోసా కల్పించాలన్నారు. పోలీస్ శాఖ తరపు నుంచి జిల్లాలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, అమ్మాయిల వేధింపులు, పలు సామాజిక అంశాల పై షీ టీమ్, పోలీసు కళా బృందం ద్వారా అవగాహన కల్పించి బాధితులుగా ఉన్న మహిళలకు భరోసా సెంటర్ ద్వారా 164 స్టేట్మెంట్స్ రికార్డింగ్, వారికి కౌన్సెలింగ్ నిర్వహి ంచడం జరుగుతుంది అని తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాలు, మహిళా నేరాలను అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి మహిళా సాధికారత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ అశోక్ శ్యామల, లేబర్ ఆఫీసర్ రాజ్ కుమార్, జీసీడీఓ పద్మ నళిని , మహిళ ఎస్ఐలు వసంత, సునిత, సఖి సెంటర్ టీమ్, భరోసా సెంటర్ టీమ్, షి టీమ్ పోలీసులు, జిల్లాలోని మహిళ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



చట్టం దృష్టిలో అందరూ సమానమే

• అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్

నారాయణపేటటౌన్ : చట్టం దృష్టిలో అందరూ సమానమేనని రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తుందని జిల్లా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ అన్నారు. గురువారం శీలా గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమానికి మహిళలకు, పిల్లలకు సెన్సిటైజేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటివ్ సురేష్ మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరూ సమానమేనని అన్నారు. మహిళలకు, పిల్లలకు వారికి సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. జిల్లా చీఫ్ లీగల్ అండ్ సెషన్ కౌన్సిల్ అడ్వకేట్ లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగం హక్కులు అందరికీ తెలియజేయాలని ప్రతి ఒక్కరికి ఉచితంగా న్యాయం పొందాలన్నారు. ఈ సదస్సులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్, పీఎల్ వీ. హాజమ్మ, ఎస్సై ఆంజనేయులు, లోకల్ నారాయణపేట సీఐ తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ పనులను ముమ్మరం చేయాలి

• అదనపు కలెక్టర్ మాయాంక్ మిట్టల్



నారాయణపేటటౌన్ : మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ పనులు ముమ్మరం చేయాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో మున్సిపల్ కమిషనర్ ఏఈ శానిటేషన్ , రెవెన్యూ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను తదితర పన్నులను సకాలంలో వసూలు చేయాలన్నారు. వార్డులలో శానిటేషన్ పనులు ముమ్మరం చేయాలని, రోడ్లు, డ్రైనేజీలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి ఎద్దడి లేకుండా మరమ్మత్తులు ఉంటే వెంటనే నిర్వహి ంచి తాగునీటి సరఫరా పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, ఏఈ లు, శానిటేషన్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు నిప్పంటుకొని..
మహిళకు తీవ్ర గాయాలు

క్రిష్ణా : ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకొని మధ్యాహ్నం భోజనం కార్మికురాలు తీవ్ర గాయాల పాలైన ఘటన నారాయణ పేట జిల్లా కృష్ణ మండలంలోని తంగడగి గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మధ్యాహ్న బోజన కార్మికురాలు, బీమ్మవ, ప్రధానోపాధ్యాయులు సిద్దలింగప్పగౌడ తెలిపిన వివరాలు ప్రకారం.. మంగళ వారం పాఠశాలలో బీమ్మవ, శంకరమ్మ ఇద్దరు కలిసి ఎప్పటిలాగే వంటగదిలో వంట తయారీ పనుల్లో ఉండగా బీమ్మవ వంటగది బయట పాత్రలు శుభ్రం చేస్తుండగా.. శంకరమ్మ సిలిండర్‌పై అన్నం వండుతుండగా ఆమె చీర కొంగుకు ప్రమాదవశాత్తు నిప్పంటుకుందని, అప్పటికే చీరాకు నిప్పు పై భాగం వరకు పాకడంతో అరుపులతో అరుస్తూ బయటకు వచ్చినట్లు తెలిపారు. బయట ఉన్న బీమ్మవ , ఉపాధ్యాయులు వీరుపాక్షి గౌడ రోడ్డు పై ఉన్న గ్రామస్తులు కలిసి శంకరమ్మ ఒంటిపై గొనె సంచితో ఆర్పారు. దీంతో ప్రాణహాని నుంచి బయటపడిందని తెలిపారు. అప్పటికే దాదాపు చేతులు, వెన్ను కాళ్లకు బొబ్బెలు వచ్చి గాయాలైనట్లు తెలిపారు.స్థానికంగా ఉన్నా ఆర్ఎంపీతో ప్రాథమ చికిత్స నిర్వహించి, అక్కడి నుంచి కృష్ణ మండలం కేంద్రంలో ప్రైవైట్ అస్పత్రికి తరలించి చికిత్స నిర్వహించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఈ విషయంపై మండల విద్యాధికారి వెంకటయ్యను వివరణ కోరగా.. తనకు ఎలాంటి సమాచారం అందలేదని తెలిపారు. ఇంత ప్రమాదం జరిగిన స్థానిక ఉపాధ్యాయులు, సీఆర్పీలు విద్యాశాఖ అధికారులకు సమాచారం అందించక పోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఉట్కూర్ మండలాన్ని మొదటి స్థానంలో నిలుపాలి : పీఆర్‌టీయూ

ఉట్కూర్ : జిల్లాలోనే ఉట్కూర్ మండలాన్ని మొదటి స్థానంలో నిలుపాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై జనార్దన్ రెడ్డి , గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఉట్కూర్ లోని జిల్లా పరిషత్ బాలికల బాలుర ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ ఉట్కూర్ మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభు త్వ పాఠశాలలో పేద బడుగు బలహీనవర్గాల విద్యార్థు లకు నిలయాలు ఇక్కడ విద్యార్థులు ప్రపం చంతో పోటీ పడగల సామర్థ్యం గలవారు ఉన్నారని అన్నారు. నేడు ఉన్నత స్థానంలో ఉన్న ఎందరో ఇలా ంటి ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నవారే ఇలాంటి విద్యార్థులను తయారు చేస్తున్న ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఏర్పడిందే పీఆర్‌టీయూ అని, ఒక ఉపాధ్యాయ సంఘంగా కేవలం ఉపాధ్యాయుల యోగక్షేమాలు, హక్కుల కోసం మాత్రమే పని చేయకుండా ప్రభుత్వ పాఠశాలల కోసం, అక్కడ చదివే విద్యార్థుల కోసం కూడా ప్రతి నిత్యం ఆలోచిస్తున్న ఒకే ఒక సంఘం పీఆర్‌టీయూ అన్నారు. అందులో భాగంగానే విద్యార్థులకు ఈ ప్యాడ్స్ పంపిణీ చేయ డం జరుగుతుందన్నారు.ఇక పై కూడా విద్యా ర్థులకు తమ సంఘం తరపున సహాయ, సహకా రాలు కొనసాయని, పరీక్షలో అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులై జిల్లాలోనే ఉట్కూర్ మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సబా సుల్తాన్, గఫార్ మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సురేష్ , గోవర్దన్, ప్రేమ కుమారి, చంద్రకళ, శశిరేఖ, ఫజల్, హాఫీజా బేగం ,రత్నయ్య , సత్యపాల్ , ఆనంద్ , జయ శ్రీ , గీత తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపాలి : సీఐ



మరికల్ : ప్రశాంత వాతావరణంలో లోక్‌సభ ఎన్నికలను జరుపాలని సీఐ రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మరికల్ మండల కేంద్రంలో, అప్పం పల్లి, పెద్ద చింతకుంట గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సీఐ , ఎస్ఐ మురళి ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... మండల ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినిగించుకోవాలని, యువత వాట్సాప్‌లలో కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదన్నారు. రాజకీయ నాయకులను రెచ్చగొట్టేలా పోస్టులు చేయరాదని, ఇతరులను కించపరిచి పోస్టులను గ్రూపులలో పెట్టినట్లయితే, పోస్ట్ చేసిన వ్యక్తితోపాటు అడ్మిన్ కూడా కేసుల పాలవుతారని హెచ్చరించారు. వాట్సాప్ గ్రూపులలో ఉండే వ్యక్తులు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ... యువత రాజకీయ నాయకుల కోసం మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఎలక్షన్లు ఐదేళ్లకు ఓ సారి వస్తాయని, ఒక్కసారి కేసు నమోదు ఐతే జీవితంలో చాలా నష్టపోవాల్సి వస్తుందన్నారు. యువకులు ఉన్నత చదువులతో పాటు తల్లిదండ్రుల ఆశయాలను నిజం చేయాలని, రాజకీయ నాయకులు పార్టీలకతీతంగా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాలని కోరారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే, వారిపై కఠిన చర్య లు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యాలను వెనక్కి తీసుకోవాలి

• ధర్మసమాజ్ పార్టీ జిల్లా కమిటీ



మక్తల్ : ధర్మ సమాజ్ పార్టీ అధినేత డా.విశారదన్ మహరాజ్ పై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ (12-03-2024)న చేసిన అసత్య ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యాలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిచో తీవ్ర పరిణామాలు ఉంటాయని ధర్మసమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో మహ నీయుల ఉద్యమానికి జీవం పోసిందే డా.విశారదన్ అని, ఆయన 15 సంవత్సరాల ఉద్యమం ద్వారా మహనీయుల ఆలోచన విధానాన్ని మూడున్నర కోట్ల మందికి పరిచయం చేశారన్నారు. ఆ విధంగా మహనీయుల ఉద్యమాన్ని తీసుకెళుతున్న విశారదన్‌ని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యక్తిగతంగా, కుటుంబంపై అసత్య ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఖండించింది. ఏనాడూ మహనీయుల ఆలోచన విధానాన్ని, పట్టించు కోకుండా, పక్కనపెట్టి కేవలం తన వ్యక్తిగత గుర్తింపు కోసం పని చేస్తూ బహుజన వాదాన్ని, మహనీయుల ఆలోచన విధానాన్ని తప్పుదోవ పట్టిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వెంటనే రాజకీయాల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. 48 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పకపోతే ఆర్ఎస్ ప్రవీణ్ పోటీ చేస్తున్న నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రాంతంలో బహుజన సమాజానికి ద్రోహం చేస్తున్నవని, అగ్రకుల దొరల పక్షాన చేరిన చంచావని ప్రజల ముందు దోషిగా నిలబెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా ప్రచార కమిటీ నాయకులు ఈశ్వర్ , మహారాజ్ మక్తల్ మండల నాయకులు గువ్వలి శివరాజ్ , కర్నే బాలరాజ్ , ధన్వాడ నాయకులు మాలే మల్లికార్జున్ , బాటరాజు , వై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్‌రెడ్డిని గెలిపించాలి

• ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి



ఉండవల్లి : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నవీన్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి కోరారు. గురువారం అలంపూర్ చౌరస్తాలోని ఏజీఆర్ ఫంక్షన్ హాల్లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని పిలుపునిచ్చారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన ప్రయో జనం లేదని,మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే విజయుడు , మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , జెడ్పీటీసీలు , ఎంపీపీలు , ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత



ధరూర్ / గట్టు : గద్వాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేటీదొడ్డి మండలం యర్సన్ దొడ్డి గ్రామానికి చెందిన గోపాల్ ఆరోగ్య నిమిత్త ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.2.50.000ల ఎల్ ఓ సీ ని జిల్లా పరిషత్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ గౌడ్,మాజీ సర్పంచ్ హన్మంతు,గుంత శ్రీను,రామకృష్ణ, చింతలకుంట జనార్ధన్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి



జోగులాంబ గద్వాల : కారల్ మార్క్స్ స్ఫూర్తితో ఆర్థిక రాజకీయ సామాజిక అంతరాలు లేని సమసమాజ నిర్మాణం కోసం జరిగే పోరాటాలలో ప్రజలు భాగస్వాములు కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక : సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో కారల్‌మార్క్స్ 141 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక రకాల ఆర్థిక, రాజకీయ, సామాజిక సంక్షోభాలకు పరిష్కా రకర్తగా.. ఆధునిక ప్రపంచానికి కార్ల్ మార్క్స్ సుపరిచితుడని, ఆయన రాసిన పెట్టుబడి గ్రంథం ప్రపంచం ఎదుర్కొనే సంక్షోభాలను పరిష్కరించడానికి ఉపయోగపడుతుందని , ప్రపంచ మానవాళి పెట్టుబడిదారీ సమాజం మూలంగా కార్మిక వర్గం ఆర్థిక , రాజకీయ , సామాజిక దోపిడీకి గురవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీ చేసి వారి చెమట చుక్కలతో పెట్టుబడిదారీ సమాజం బహుళ అంతస్థుల భవనాన్ని నిర్మించిందని అన్నారు. పెట్టుబడిదారి సమాజం తమ రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చడం కోసం యుద్ధాలను సైతం సృష్టించే నీచస్థాయికి దిగజారిందన్నారు. పెట్టుబడిదారులు సమాజం ఎప్పుడూ సమాజంలోని మనుషులందరిని ఒకే రకంగా చూడదని, సామాజిక అసమానతలకు పెద్దపీట వేసి ప్రజలను విభజిస్తుందని పేర్కొన్నారు. కారల్ మార్క్స్ దోపిడీ , వెట్టి చాకిరి నుంచి కార్మిక వర్గాన్ని విముక్తి చేయడం కోసం ప్రపంచం ఎదుర్కొంటున్న ఆర్థిక , రాజకీయ, సామాజిక సంక్షోభాలకు పరిష్కారాలను మార్క్స్ పెట్టుబడి గ్రంథంలో వివరించారన్నారు. ఆయన రాసిన పెట్టుబడి గ్రంథం ప్రపంచంలోనే అత్యధికంగా అమ్ముడు పోయిన పుస్తకాలలో అగ్రగామిగా నిలిచిందన్నారు. కారల్ మార్క్స్ నాటి నుంచి నేటి వరకు సమాజ పరిణా మక్రమాన్ని అద్భుతంగా విశ్లేషించి ప్రపంచం ఎదుర్కోబోయే సంక్షోభాలను ముందుగానే గుర్తించి వాటికీ పరిష్కార మార్గాలను పెట్టుబడి గ్రంథంలో తెలియజేశారని అన్నారు. పెట్టుబడిదారీ సమాజంలో సంక్షోభాలు శాశ్వతంగా ఉంటాయని సంక్షోబాలకు పరిష్కార మార్గమే సోషలిజం అని భవిష్యత్‌ను ముందుగానే అంచనా వేశారన్నారు. నేడు ప్రపంచంలోని పెట్టుబడిదారి దేశాలన్నీ మార్క్స్ పెట్టుబడి గ్రంథాన్ని అధ్యయనం చేయాల్సిన పరిస్థితి ఎదురైందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీవీ నరసింహ, ఉప్పేర్ నరసింహ, నాయకులు ఆంజనేయులు,నర్సింహ, వెంకటన్న మహేష్ పాల్గొన్నారు.



మానవాళికి మార్గదర్శి కారల్ మార్క్స్..

అలంపూర్ : మానవాళికి మార్గదర్శి కారల్ మార్క్స్ అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బీ. నరసింహ, జి.రాజు అన్నారు. గురువారం కారల్ మార్క్స్ వర్ధంతిని అలంపూర్ మండల కేంద్రంలోనికేవీపీఎస్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బీ. నరసింహ, జి.రాజు మాట్లాడుతూ కారల్ మార్క్స్ అసమాన మేధోసంపన్నుడని, ఆయన 1883 మార్చి 14న మరణించారని అన్నారు. మార్క్స్ గొప్పతనం సమాజానికి అందించిన సేవలు, అతని పేరు, సమాజ అభివృద్ధికి చేసిన కృషి రెండు యుగాలకు మనుగడ సాగిస్తాయని అన్నారు. ఆయన జీవతం సమాజానికి అందించిన వర్గ పోరాటమే సమాజ మార్పుకు చోదక శక్తిగా పనిచేస్తుందని అన్నారు. శ్రమ దోపిడీ సమాజంలోని అన్ని రకాల అసమానతలకు, అణిచివేతలకు, దురాచారాలకు, మూలమని దానిని అధిగమించడానికి శ్రమదోపిడిని, నిర్మూలించాలని దానికి వర్గ పోరాటమే ఆయుధమని చెప్పిన మహనీయుడు కారల్ మార్క్స్ అని అన్నారు. ప్రజల కష్టాలకు, కన్నీళ్ళకు మూలం వేరే ఎక్కడో లేదని శ్రమ దోపిడే వాటికి కారణం అని విడమరచి చెప్పిన మహనీయుడని, మానవ సమాజానికి విముక్తి మార్గం చూపి సమాజ గతిని మార్చిన ఘనత కారల్ మార్క్స్ కు దక్కుతుందని మానవాళి మనుగడలో ఉన్నంతకాలం కారల్ మార్క్స్ జీవించి ఉంటాడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం నాయకులు కె.నాగరాజు, ఆశన్న, మాలిక్, సిద్ధయ్య, ఏలీయా, రఫీక్, డ్రైవర్లు నరసింహ,నాయుడు, బాషా, శాసు, హమాలీ ఖాజా తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

• ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి - స్వయం పరిపాలన దినోత్సవం

మక్తల్: విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుని, మక్తల్ పేరును విశ్వవ్యాప్తం చేయాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. మక్తల్ మండలంలోని రుద్రసముద్రం ప్రభుత్వ పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవంకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థులు తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకుని, అందులో కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. తనసోదరి రమా రాజేశ్వరి ఇదే పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా బాధ్యతలు నిర్వహిస్తొందన్నారు.పాఠశాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని శాలువాతో ఘనంగా సత్క రించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంసుహాసిని, సిబ్బంది,నేతలు పాల్గొన్నారు.

మహిళలకు సర్టిఫికేట్ల అందజేత



ధరూరు : జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండల కేంద్రంలో మహిళా కుట్టు మిషన్ జిల్లా కోఆర్డినేటర్ అనురాధ ఆధ్వర్యంలో గురువారం నారాయణపేటలో జరిగే టైలరింగ్ మిషన్ మీటింగ్‌కు హాజరయ్యారు.ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలు ఖచ్చితంగా కుటుంబ సభ్యులు నేర్చుకోవడం ద్వారా ఖర్చు భారం తగ్గుతుందని, అదేవిధంగా వారితో పాటు మిగతా మహిళలు కూడా నేర్చు కునే విధంగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ధరూరు మండల కేంద్రం నుంచి 30 మందికి పైగా టైలరింగ్ మిషన్ నేర్చుకొని సర్టిఫికెట్లు , గోల్డ్ మెడల్ ట్యాగులు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ అనురాధ , మౌనిక ధరూరు మండలం మహిళలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు



గట్టు : మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా గురువారం నాటితో ముగిశాయి . ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు గురువారంతో ముగిశాయని కళాశాల ప్రిన్సిపాల్ పీ. శశిధర్‌రెడ్డి , డిపార్ట్మెంట్ ఆఫీసర్ కృష్ణవర్ధన్ తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి..



వెల్దండ : మండలంలోని పెద్దాపూర్ గ్రామ శివారులోని పాత ఆంజనేయస్వామి దేవాలయ సమీపంలో ట్రాక్టర్ ఢీకొని కుప్పగండ్ల గ్రామానికి చెందిన దాసరి గణేష్ (26) మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గణేష్ వ్యక్తిగత పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై పెద్దాపూర్ గ్రామం మీదుగా కుప్పగండ్లకు వెళుండగా వెనుకవైపు నుంచి వస్తున్న ట్రాక్టర్ గణేష్ ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో గణేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతి చెందిన గణేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత , కేసు నమోదు

తెలకపల్లి : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం గురువారం ఉదయం గురుకుల పాఠశాల వద్ద అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 31 బి 1035 పట్టుకుని బ్లూ కోర్ట్ స్టాఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండల కేంద్రానికి చెందిన ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ ఎత్తపు మల్లేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం మనదే : ఎమ్మెల్యే



జోగులాంబ గద్వాల : ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం మనదేనని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డికి మద్దతుగా గద్వాలలో సన్నాహక సమావేశం నిర్వహించారు. గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు , ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. త్వరలో జరగబోయే ఉప ఎన్నికలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీలో బీఆర్ఎస్ తరపున బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నవీన్ కుమార్ రెడ్డిని బలపర్చినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 1455 మంది ప్రజాప్రతి నిధులు ఉన్నారని, బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ప్రజాప్రతినిధులు దాదాపుగా 900 మంది ఉన్నారన్నారు.ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు మన ప్రజా ప్రతినిధులకు ఇబ్బందులకు గురి చేస్తు న్నారని, వాటిని తిరస్కరించి అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డిని గెలిపించి మరొకసారి స్థానిక సంస్థ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభోగం తీసుకువచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. మూడు నెలల్లోనే కాంగ్రెస్ పాలనలో ఆరు హామీలు అమలు కాకుండా ప్రజలకు మోసం చేసేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. వీరికి తగిన బుద్ధి చెప్పాలంటే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డిని గెలిపించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కి కానుకగా ఇద్దామని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా బలపర్చారని, నేను రైతు కుటుంబం నుంచి వచ్చానని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా సమస్యలు తెలుసని, గతంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్‌గా పని చేసినట్లు పేర్కొన్నారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న ప్రజా ప్రతినిధుల సమస్యలపైన చట్టసభలలో మాట్లాడడానికి తనకు ఓ అవకాశం కల్పించాలని కోరారు. మీ సమస్యలను తీర్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ నెల 28వ తేదీ జరగ బోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రజాప్రతినిధులు మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, ఎంపీపీలు , జెడ్పీటీసీలు , కౌన్సిలర్స్, ఎంపీటీసీ , బీఆర్ఎస్ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, అన్ని మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి పనుల పరిశీలించిన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి

ఉండవల్లి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గురువారం మానవపాడు మండలంలోని బోరవెల్లి, జల్లాపురం గ్రామాలను ఆయన సందర్శించారు. ఉపాధి హామీ, నర్సరీ పనులను పరిశీలించి క్షేత్రస్థాయి సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఐ కేపీసీసీ సిబ్బంది కూడా వారికి సంబంధించిన గ్రామాలలో మహిళా సంఘం సభ్యులు తప్పనిసరిగా పనుల్లో వందరోజులు పూర్తి చేసే విధంగా ప్రోత్సహించాలని ఆదేశించారు. కూలీలకు శిక్షణ ఇస్తామని, కుటుంబంలో చదువుకున్న వారు ఇతర కుటుంబ సభ్యులు కూడా ఈ శిక్షణ కార్యక్రమానికి అర్హులని తెలిపారు. మండలంలో పెద్ద మొత్తంలో కూలీలు పనులకు వచ్చే విధంగా చూడాలని మండల స్థాయి అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరలో పనులు ఈ నెల చివరి నాటికి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజిరెడ్డి , ఏపీఓ విజయ శంకర్ , ఐకేపీ ఏపీఎం భీమన్న, ఉపాధి హామీ టీఎలు చెన్నకేశవులు, ఐకేపీసీసీ సంబంధిత గ్రామాల క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌పీని చట్టబద్ధత చేయాలని నిరసన



జోగులాంబ గద్వాల : సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా గురువారం జోగులాంబ గద్వాల జిల్లా లోని కృష్ణవేణి చౌక్‌లో నిరసన తెలిపారు . ఈ కార్యక్రమానికి తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ. గోపాల్ మాట్లా డుతూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్ర , జిల్లా కేంద్రాలలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసనలు తెలిపారు. దేశంలో రైతాంగానికి పండించిన పంటల ఎమ్మెస్పీని చట్టబద్ధం చేయాలని పెద్ద ఎత్తున ఆందో ళనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్లు టీపీఎఫ్ ప్రభాకర్, సామాజిక నాయకులు నాగరాజు, వినోద్, కేఎం జిల్లా కమిటీ కన్వీనర్లు సత్యారెడ్డి, ఆశన్న, తెలంగాణ రైతాంగ సమితి జిల్లా నాయకులు రామరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ సంపత్‌కు కేటాయించాలి

• టీఎస్ ఎం.ఆర్.పీ ఎస్. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్‌చార్జి మల్లెపోగు శ్రీనివాస్ మాదిగ



కందనూలు : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్‌ను మాదిగ సామాజిక వర్గానికి చెందిన సంపత్ కు కేటాయించాలని టిఎస్ ఎమ్మార్పీఎస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జి దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెపొగు శ్రీనివాస్ మాదిగ కాంగ్రెస్ పార్టీని కోరారు స్థానిక నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం దగ్గర ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. 19 శాతం ఉన్న మాదిగలకు టికెట్ కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఏడు శాతం ఉన్న మాలలకు టికెట్ కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ చిత్తుగా ఓడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంటుకు మల్లు రవి ముళ్లలాంటి వారని, ఆయన తొందర్లో ఖమ్మం వెళ్లాలని ఇక్కడ స్థానికులకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీని కోరారు. విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు అందించి నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ఎందరికో తమ వంతు సేవ చేస్తున్న సంపత్‌కు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏకగ్రీవ తీర్మానం చేసి టికెట్ కేటాయించాలని కోరారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ చిత్తుగా ఓడిపోతుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి అభిమన్యు , జిల్లా ఉపాధ్యక్షులు జోగు శ్రీనివాసులు , జిల్లా ప్రధాన కార్యదర్శి బాలనాగులు , కొమ్ము పరమేశ్వర్ , శివశంకర్, రాష్ట్ర , జిల్లా నాయకులు పాల్గొన్నారు.

కార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి

వ్యవసాయ అధికారి కమల్‌కుమార్



తిమ్మాజిపేట : రైతుకు విక్రయించే ఎరువులు విత్తనాలు క్రిమి సంహారక మందులకు సంబంధించిన రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ రికార్డులను పరిశీలించి పలు సూచనలు సలహాలు చేశారు. ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువులు అమ్మకాలు జరగాలన్నారు షాపులో నిల్వ ఉన్న రైతుకు అమ్మిన ఎరువుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. రైతుకు ఎరువులు క్రిమిసంహారక మందులు విత్తనాలు అమ్మితే రసీదు ఇవ్వడం తప్పనిసరి అన్నారు.

పార్థీవ దేహానికి నివాళి



గట్టు : మండలంలోని ఎల్లం దొడ్డి గ్రామానికి చెందిన బొడ్డన్న గాళ్ల హనుమంతు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గట్టు జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంతు నాయుడు ఆయన పార్థీవ దేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థికసహాయం అందజేశారు.